# టెక్ ప్రపంచంలో ఏపీకి చారిత్రాత్మక రోజు

**-గూగుల్ డేటా సెంటర్ రాకపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం**
**-హైదరాబాద్?లో హైటెక్ సిటీ... విశాఖలో గూగుల్ డేటా సెంటర్**
**-సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల కృషికి ఇది నిదర్శనం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**





ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడం వలన టెక్ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ కు ఇది ఒక చారిత్రాత్మకమైన రోజుగా మిగిలిపోతుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదరడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇది ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని తెలిపారు. గూగుల్ ఆంధ్రప్రదేశ్? కి రావడం వలన.. డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త మార్పులు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ వచ్చిన తరువాత అనేక ఐటీ కంపెనీలు అక్కడికి వచ్చాయన్నారు. హైటెక్ సిటీతో ప్రపంచ ఐటీ రంగంలో హైదరాబాద్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఏర్పడిందన్నారు. అదే విధంగా గూగుల్ రాకతో ఏపీలోని విశాఖకు కూడా అదే స్థాయి గుర్తింపు వస్తుందన్నారు. ఐటీ రంగం మరింత ఊపు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. గత 16 నెలలుగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి నిదర్శనం గూగుల్ డేటా సెంటర్ రావడమేనన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వీరులపాడు మండలంలో 1.75 కోట్ల రోడ్ల శంకుస్థాపన

## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ...

### కూటమి ప్రభుత్వం అభివృద్ధి తో పరుగులు పెడుతోంది విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని




వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టర్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేసింది అని తెలియజేశారు. గత వైసీపీ పాలనలో ప్రజల అభివృద్ధిని మర్చిపోయారని, ఆర్థిక లోటు, బడ్జెట్ సమస్యల మధ్య కూడా కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోంది. ఈ సందర్భంగా, వీరులపాడు మండలం జయంతి గ్రామంలో నాబార్డు నిధులతో జయంతి-ఎర్రుపాలెం మధ్య సీసీ బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మొత్తం 1.75 కోటి రూపాయలతో ఈ రోడ్ల నిర్మాణం జరగనున్నది.జయంతి గ్రామంలో జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమం గ్రామస్థుల మధ్య ఆనందాన్ని రేకెత్తించింది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రజలు రోజువారీ జీవితంలో సౌలభ్యం పొందనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, శంకుస్థాపన చేశారు. స్థానిక మండల అధికారులు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ, "వైసీపీ ప్రభుత్వం పాలనలో గ్రామీణ ప్రాంతాలు వెనుకబాటుగా పడిపోయాయి. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నాబార్డు వంటి కేంద్ర, రాష్ట్ర నిధులతో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాము. ఈ 1.75 కోట్ల రోడ్లు రవాణా సౌలభ్యాన్ని పెంచి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయి. ప్రజల సంక్షేమం మా మొదటి ఆత్మీయ బాధ్యత" అని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమే. గత వైసీపీ పాలనలో ప్రజల అభివృద్ధి పూర్తిగా మర్చిపోయారు. రాష్ట్రం ఆర్థిక లోటులో మునిగిపోయినా, బడ్జెట్ సమస్యలు ఎదుర్కొన్నా, ఏడాదిన్నర కాలంలోనే మేము అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెట్టించాము. ఈ రోడ్లు జయంతి, ఎర్రుపాలెం గ్రామాల ప్రజలకు గొప్ప ఆసరాగా మారతాయి. మరిన్ని అభివృద్ధి పనులు రానున్నాయి" అని తెలిపారు.స్థానిక గ్రామస్థులు ఈ అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తం చేశారు. "ఈ రోడ్లు పూర్తయ్యాక మా గ్రామాల మధ్య ప్రయాణం సులభమవుతుంది. ప్రభుత్వం చేస్తున్న పనులకు ధన్యవాదాలు" తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, కూటమి నేతలు తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ని సన్మానించిన గులివిందల లీలావతి



విజయవాడ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్. గౌరవనీయులు శ్రీ ఎరుబోతు రమణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. గులివిందల లీలావతి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు మరియు కాశీ విశ్వేశ్వర దేవాలయము ట్రస్ట్ బోర్డ్ నెంబర్,57వ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఖమ్మం మెట్టు శృతి గారు. మాజీ మహిళా అధ్యక్షురాలు ఉషరాణి గారు, టిడిపి సీనియర్ నాయకులు సాంబశివరావుగారు. సరోజనీ గారు. సాయి గారు. పాల్గొన్నారు,



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

ప్రపంచ ప్రతిష్టాత్మక గూగుల్ సంస్థను విశాఖపట్నంలో నెలకొల్పేందుకు ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ సమక్షంలో గూగుల్ సంస్థ ప్రతినిధులతో %మీఖ% చేసుకున్న శుభ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో విజయనగరం పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు అయస్కాంతంలా కంపెనీలను ఆకర్షిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నారని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# మద్యాన్ని నిత్యవసర వస్తువుగా మార్చిన ఘనత వైసీపీదే

## మాదాసు నరసింహ

**-వైసీపీ పాలనలోనే మద్యం అక్రమాలు**

**-కల్తీ మద్యం వల్ల అమాయకుల ప్రాణాలు**

**-3000 కోట్ల మద్యం కుంభకోణం**

**-చంద్రబాబు-పవన్ కల్యాణ్ ద్వయం మాత్రమే రాష్ట్ర దిశ మార్చగలరు**

చిట్వేలి, అక్టోబర్ 14: (ఎల్లో సింగం ప్రతినిధి)
రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలంలో గౌరవ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆదేశాల మేరకు, చిట్వేలి మండలం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ నాయకులు మాదాసు నరసింహ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదాసు నరసింహ మాట్లాడుతూ, గత రెండు రోజులుగా వైసీపీ నాయకులు కొత్త మద్యం పాలసీపై చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ప్రైవేట్ వ్యక్తులకు దుకాణాల కేటాయింపు, కల్తీ మద్యం విక్రయం వంటి ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.2019 నుండి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వమే మద్యం దుకాణాలను నడిపిందని గుర్తు చేశారు. “ఆ సమయంలోనే లిక్కర్ అక్రమాలు జరిగాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ఘనత కూడా వైసీపీదే” అని మాదాసు నరసింహ వ్యాఖ్యానించారు.అలాగే వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో “దశలవారీగా మద్యపాన నిషేధం” చేస్తామని ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, “చెప్పిందే ఒకటి చేసి చూపిందే మరోటి ు ఇదే వైసీపీ నైజం” అన్నారు.వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు. “కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ బూమ్ బూమ్ బీరు తాగి ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రజలందరికీ తెలుసు. అటువంటి సంఘటనలు వైసీపీ పాలనలోనే జరిగాయి” అని తెలిపారు. వైసీపీ హయాంలో సుమారు రూ.3000 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు ఆరోపిస్తూ, ఆ కేసులపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు జరుగుతోందని ఆయన వెల్లడించారు. “వైసీపీ నాయకుడు జోగి రమేష్ చేసిన కుట్ర విఫలమై, ఇప్పుడు అదే కేసు ఆయన మెడకు చుట్టుకుంటుంది”




అని పేర్కొన్నారు. “వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు. దోచుకో%-%దాచుకో అనే విధానమే కనిపించింది. కానీ రాష్ట్ర దిశ, దశ మార్చే నాయకులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు మాత్రమే” అని మాదాసు నరసింహ అన్నారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు షేక్ రియాజ్, పురం సురేష్, మద్దూరి మన్మధ, కొనిశెట్టి చక్రి, కావేరి అవినాష్, పెద్దం గారి సాయి, మాదాసు శివ, నారకట్ల గంగయ్య, పవన్ రాజు, సింగనమాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ -ముక్కా వరలక్ష్మి

చిట్వేలి, అక్టోబర్ 14: (ఎల్లో సింగం ప్రతినిధి)
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్నఓరుంపాడు పంచాయతీ, అయ్యాలరాజుపల్లి గ్రామానికి చెందిన వంకన శ్రీకాంత్ రెడ్డి రూ.3,88,101/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి స్వగృహం వద్దే ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ“ప్రజల అశ్రయంగా ప్రభుత్వం నిలవడం కూటమి పాలన యొక్క ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి నేతృత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎన్నో కుటుంబాలు సాంత్వన పొందుతున్నాయి. సహాయం అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం చేయూత అందించే దిశగా కృషి చేస్తోంది,”అని తెలిపారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ “సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు ఆర్థికంగా తోడ్పడుతోంది. ఈ సహాయం వల్ల బాధితులు తిరిగి నిలబడే నమ్మకాన్ని పొందుతున్నారు,” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పోషకాలు.... నేలపాలు !

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఫోర్టిఫైడ్ రైస్ విషయంలో అవగాహన లేక పోషకాలు కాలువల్లో పారబోయడం వల్ల విద్యార్థులు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారు తొంది. అధికారులు, ఏజెన్సీ నిర్వాహకులు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు గుర్తించకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారు.

**ఫోర్టిఫైడ్ రైస్ అంటే**

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సన్నబియానికి అలవాటు పడ్డారు. ధాన్యం బియ్యం గా మార్చే క్రమంలో ఎన్నో ప్రక్రియలు జరుగుతాయి. ఈ దశలో బియ్యంలో ఉండాల్సిన విలువైన పోషకాలు దూరమవుతున్నాయి. ఇది గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 100 కిలోలకు కిలో వరకు పోషకాలతో నిండిన ఫోర్టిఫైడ్ రైస్ ను కలిపి పంపిణీ చేస్తుంది. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బి12 తదితర పోషకాలు ఉంటాయి.ఏం చేస్తున్నారంటే:-వాస్తవానికి ఈ రైస్ కలిపిన బియ్యాన్ని వార్పు చేయకూడదు. ఇవి నీటిలో తేలిపోయి వార్పు చేసేటప్పుడు



గంజి ద్వారా పోషకాలు బయటకు వచ్చేస్తాయి. అత్తెసరు విధానంలో వంట చేస్తే పోషకాలు పోకుండా ఉంటాయి. దీనిపై సరైన అవగాహన లేకపోవడంతో చాలాచోట్ల వార్పు చేసి గంజి బయట పారబోస్తున్నారు.
ఇలా వెలుగులోకి:-ఇటీవల ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి జిల్లాలో పర్యటించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు తనిఖీ సమయంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అన్నిచోట్లా వార్పు చేసిన వంటనే వండుతున్నట్లు గుర్తించారు.
వాస్తవానికి ఈ బియ్యం అందించే ముందు విద్యాశాఖ అధికారులకు అవగాహన తరగతులు నిర్వహించారు.
అవగాహన పెంచుతాం:-వంట ఏజెన్సీ నిర్వాహకులకు అవగాహన కల్పించి విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తాం. ఇప్పటికే గతంలో వీటి ప్రాధాన్యతను వివరించి అత్తెసరు వంట విధానంలో చేయాలని చెప్పాం. అన్నిచోట్ల పోషకాలతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటాం..

# గూగుల్ రాకతో టెక్ హబ్ గా విశాఖ....

## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రపంచ ప్రఖ్యత టెక్ దిగ్గజం గూగుల్ రాకతో విశాఖ టెక్ హబ్ గా మారనుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ఇదొక చారిత్రిక మైలురాయి అని అన్నారు. రాష్ట్రానికి గ్లోబల్ కంపెనీలను తీసి రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో క్యాంటమ్ వ్యాలీ, విశాఖలో ఏఐ, టెక్ హబ్, తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్, ఇవన్నీ ఏపీ అభివృద్ధికి నాంది పలుకుతున్నాయని ఎమ్మెల్యే బేబినాయన వివరించారు..

# రేషన్ కార్డా.... పెళ్లి కార్డా ?




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పెళ్లిళ్లలో ఎప్పుడూ కొత్తదనం కోరుకునే యువత ఇప్పుడు రేషన్ కార్డులకే ఫ్యాషన్ టచ్ ఇస్తున్నారు. ఈమధ్య విశాఖ జిల్లా గాజువాకలో గల పెదగంట్యాడ జీవీఎంసీ 76వ వార్డు నడుపూరు ప్రాంతానికి చెందిన అనకాపల్లి సతీష్ తన వివాహ ఆహ్వాన పత్రికను స్మార్ట్ గా డిజైన్ చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఇటీవల ప్రభుత్వం ప్రజలకు అందించిన స్మార్ట్ రేషన్ కార్డు డిజైన్ నే తన పెళ్లి ఆహ్వాన పత్రికగా మార్చేసి బంధుమిత్రులకు పంపిణీ చేస్తూ రేషన్ కార్డా? పెళ్లి కార్డా? అని అందరినీ కన్ ఫ్యూజ్ చేస్తున్నాడు. మారుతున్న కాలానికి తగినట్లు పెళ్లి ఆహ్వానాలకూ కొత్తదానం ఉండాలి అని సతీష్ తెలిపాడు. దీంతో స్నేహితులు, బంధువులు, అతని ఆలోచనలకే ఇది ఒక ఉదాహరణగా మారింది. ఇకపై పెళ్లిళ్లలో గిఫ్టులే కాదు ఆహ్వాన పత్రికలూ స్మార్ట్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# కేంద్రమంత్రితో ఎమ్మెల్యే విజయ్ చంద్ర భేటీ....





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను మంగళవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి ఒప్పందం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర అక్కడ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ ను కలిశారు. ఈ సందర్భంగా పార్వతీపురం జిల్లాలో సెల్ టవర్లు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద రోడ్లు అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత అధికారులకు వెంటనే రిఫర్ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు దీంతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు...

# మన్నెం కళావతి అభినందన సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్





నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్
మండలం జొన్నలగడ్డ గ్రామం వీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం నాడు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్గా ఇటీవల ఎంపికైన మన్నెం కళావతి ఘనమైన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం గారు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం , విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కళావతి ని శాలువాతో సత్కరించి, ఆమెకు భవిష్యత్తు కార్యక్రమాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కళావతి నియామకం మహిళా సాధికారతకు నిదర్శనమని, ఆమె దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తారని నమ్ముతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

# కాజ్ వే స్థానంలో బ్రిడ్జి శాంక్షన్ చేయించాలని జిల్లా కలెక్టరుకు

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం



విజయనగరం: ఎల్లో సింగం
వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు అడ్డంకిగా మారి ప్రమాదాలకు గురిచేస్తున్న కాజ్ వే స్థానంలో బ్రిడ్జి శాంక్షన్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యవసర నివేదిక పంపాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ యస్ రామసుందర్ రెడ్డిని ఆదేశించారు. విజయనగరం నుంచి కరకవలస, చంద్రంపేట మీదుగా బొడ్డవర వెళ్లే మార్గంలో చంద్రంపేట గడ్డ వద్ద ఉన్న కాజ్ వే పై వర్షాకాలంలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదాలకు కారణమవుతుందని, ఆ కాజ్ వే స్థానంలో తక్షణం బ్రిడ్జి నిర్మాణం కోసం తక్షణం శాంక్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టరుతో ఫోన్లో మాట్లాడి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు అత్యవసరంగా చేపట్టేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరుకు వ్రాసిన లేఖను మంత్రి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు జిల్లా కలెక్టరు కు అందజేశారు. జిల్లా కలెక్టరు ను రాష్ట్ర ప్రభుత్వానికి అత్యవస నివేదిక పంపించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. అప్పటికే ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, గంట్యాడ మండల ప్రజల తోపాటు ఆమార్గంలో ప్రయాణించే వారి అవసరార్థం ఈ పనిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్ జిల్లా కలెక్టరును కోరారు.

# విద్యార్థులకు జ్ఞాపికలు అందజేత



సీతంపేట అక్టోబర్ 14(ఎల్లోసింగం)
అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సీతంపేట మండలం కేంద్రంలో స్థానిక కెజిబివిపాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన గురించిఇటీవల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకుఎంఇఒ ఆనందరావు, సిడిపిఒ సింహాలమ్మ విద్యార్థులకు జ్ఞాపికలు,బహుమతులు అందజేశారు. ఈసందర్భం ఆయన మాట్లాడుతూ గాబాల్యవివాహాలుఅరికట్టాలనిపిలుపునిచ్చారు. దీనివల్ల కలిగే అనార్థాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, అకౌంటెంట్ సుజాత, సూపర్వైజర్ గౌరితదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం కార్యక్రమంలో

## పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర.

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, నిర్మల సీతారామన్ గూగుల్ క్లౌడ్ సీఈవో తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఏఐ గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుండడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలే మారిపోతాయని యువకులందరికి ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిచంద్రబాబు, మంత్రి లోకేష్ సమర్థ నాయకత్వానికి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

# రైల్వే మంత్రి చేతులు మీదగా అవార్డు తీసుకున్న సుమతి



వంగర. ఏల్లో సింగం
వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కిమిడి సుమతి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. సోమవారం గుజరాత్లో ఆర్పీఎఫ్ శిక్షణ కేంద్రంలో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. వెస్ట్ బెంగాల్ మోచేడ రైల్వే స్టేషన్లో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడగా సుమతి కాపాడింది. రైల్వే ఆస్తులు, ప్రయాణికుల భద్రత పట్ల ఆమె చూపించిన ధైర్యసాహసాలకు ఈ అవార్డు దక్కింది

# నందిగామ ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ హాస్పిటల్ చైర్మన్ ఆధ్వర్యంలో పలుచోట్ల సి పి ఆర్ అవగాహన సదస్సులు




నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్
పట్నం పరిధిలో దేవుని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ సిబ్బంది నందిగామ సబ్ జైలు ఆర్డీవో కార్యాలయంలో గాంధీ సెంటర్ లో సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పి సంపత్ బెనర్జీ మాట్లాడుతూ పలుచోట్ల ఎంతోమంది సడన్గా గుండె నొప్పితో పడిపోవడం జరిగి హాస్పిటల్ కి చేర్చేలోపే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు గుండె నొప్పితో కోమాలో స్టేజికి వెళ్లిపోయిన వారికి సిపిఆర్. చేస్తే హాస్పిటల్ కి వెళ్ళే లోపు ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని సిపిఆర్ ఎలా చేయాలో వివరించడం జరిగింది సిపిఆర్ చేయడం వలన వందలో ఒక 50% ప్రాణాలు కాపాడొచ్చు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఆనందగజపతి



విజయనగరం ఎల్లో సింగం న్యూస్
విజయనగరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఆనందగజపతి ఆడిటోరియం లో ర్వహించిన రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.

# మదాసి & మదారి కురువల సమస్య పరిష్కరించండి

## మంత్రి సవితమ్మకు, వైకుంఠం జ్యోతి కి వినతి పత్రం అందజేత..



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

మదాసి మదారి కురువల సమస్య త్వరగా తిన పరిష్కరించలని మంత్రి సవితమ్మకు, వైకుంఠం జ్యోతి కి మాదారి మాదాసి పూజా సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని కలిసి రాష్ట్రంలో మదాసి మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యం పై మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మాదాసి మదారి కురువ ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య అన్నారు ఈ సందర్భంగా తాలూకా కన్వీనర్ కొడికె రాజు ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య మాట్లాడుతూమాదాసి మాదారి కురువ వర్గానికి ఎస్సీ (ఎస్ సి) కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూ శాఖ నుండి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలో మాదాసి మాదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు చాలా కాలంగా ఎస్సీ (ఎస్ సి) కుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అంతేకాక, కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం కారణంగా, మాదాసి మాదారి కురువ (ఎస్ సి) వర్గానికి చెందిన అభ్యర్థులకు ఎలాంటి విచారణ లేకుండా కురుబ%ఌ% కురుమ (బీసీ.బి.11) కుల సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్నారు. దీని వలన విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో హక్కుగా దక్కాల్సిన ప్రయోజనాలు కోల్పోతున్నారని.అందువల్ల, మాదాసి మాదారి కురువ వర్గానికి సంబంధించి సక్రమమైన కుల ధృవపత్రాల జారీకి తగిన ఆదేశాలు జారీ చేసి, అధికారులు జాప్యం లేకుండా పని చేయాలని విన్నవించారుఅదేవిధంగా, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు 16వ తేదీన కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా నివేదించి, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగా వారు కోరారు తక్షణ ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న, హనుమప్ప బెల్లం రాజు, ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్, శ్రీధర్, శరణ, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు..

# వీరులపాడు మండలం నుంచి త్వరలో రైల్వే లైన్

## అమరావతి రాజధాని నందిగామ నియోజకవర్గానికి అదృష్ట రేఖ

### అభివృద్ధి కి పేటెంట్ సీఎం చంద్రబాబు నాయుడు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

- మండలంలో జయంతి-ఎర్రుపాలెం రోడ్డు పనులకి శంకుస్థాపన
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్
- ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి శ్రేణులు





వీరులపాడు ఎల్లో సింగం రిపోర్టర్

వీరులపాడు మండలం: నందిగామ నియోజకవర్గంలో వీరులపాడు మండలం అన్ని విధాల అభివృద్ధిలో దూసుకు వెళ్లనుంది. త్వరలో కంచికచర్ల-వీరులపాడు మండలం నుంచి రైల్వే లైన్ వెళ్లనుంది. మూడు సంవత్సరాల వ్యవధిలో ఈ మండలంలోని గ్రామాల మీదగా రైలు ప్రయాణిస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. వీరులపాడు మండలంలోని జయంతి గ్రామంలో జయంతి-ఎర్రుపాలెం రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం బోసు బొమ్మ సెంటర్ లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సౌమ్య తో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఆ తర్వాత బోసు బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రసంగించారు. అంతకంటే ముందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధికి పేటెంట్ అన్నారు. సంక్షేమ, అభివృద్ధి రెండు సమపాళ్లలో ముందుకు తీసుకువెళుతున్నారని వివరించారు. నందిగామ నియోజకవర్గానికి ఇటీవల ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరిగింది. అలాగే త్వరలో కేంద్రీ విద్యాలయం, దాంతో పాటుగా ఆయుష్ హాస్పటల్ కూడా రానున్నాయన్నారు. కృష్ణనదికి అటు పక్క అమరావతి, ఇటు పక్క నందిగామ, రాబోయే అమరావతి నందిగామ నియోజకవర్గానికి అదృష్ట రేఖగా నిలుస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గానికి రోడ్లుతో పాటు రైల్ లైన్ కూడా రానుందన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు, కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే విశాఖలో గుగూల్ డేటా సెంటర్ ఏర్పాటుకు గుగూల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే సంక్షేమ కార్యక్రమాలు అమల్లోకి తీసుకురావటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన రోజే పెన్షన్ ల పెంపుతో సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, నిన్న ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా పదిహేను వేల రూపాయలు అందించే వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకే సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. సంక్షేమ కార్యక్రమల అమలు విషయంలో చెప్పనవే కాకుండా చెప్పనవి కూడా అమలు చేయటంతో రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ప్రజలందరూ వున్నారని తెలిపారు.

# వేదాద్రి కంచేల-ఎత్తిపోతల పథకం నిధులపై ముఖ్యమైన సమావేశం

## ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య



నియోజకవర్గంలో పలు మండలాలకు ఎత్తిపోతల పథకాలకు ట్రాన్స్ఫర్లు మంజూరు చేయుట కు సిఫార్సు లేఖలు అందజేసిన ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్యఆంధ్ర ప్రదేశ్ విప్, తంగిరాల సౌమ్య , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ కలిసి జలవనరుల శాఖ కార్యదర్శి శ్రీ సాయి ప్రసాద్ తో భేటీ అయ్యారువేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనుల నిధుల మంజూరుపై చర్చించారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల 3 వెంకటమ్మ కట్ట మంజూరు చేయకోరుతూ కంచికచర్ల మండలం మోగులూరు పెండ్యాల ఎత్తిపోతల పథకాలకు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని సిఫార్సులేఖలను అందజేశారు జలవనరుల శాఖ కార్యదర్శి సంబంధిత ప్రతిపాదనలు ఫైనాన్స్ డిపార్టుమెంటుకు పంపినట్లు తెలియజేసి ముఖ్యమంత్రి ని కలసి, నిధుల విడుదల కొరకు తగిన చర్యలు తీసుకుంటానని ఎంపీ కేశినేని శివనా ద్ చిన్ని గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తెలియజేశారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





కర్నూలు ఎల్లో సింగం

కర్నూలు జిల్లాలో పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు పీఎం పర్యటన విజయవంతంగా, అడ్డంకులు లేకుండా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటన అనేది రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం. ప్రతీ విభాగం క్రమశిక్షణతో, సమయపాలనతో వ్యవహరించాలి. ప్రజల భద్రత, సౌకర్యం అత్యంత ప్రాధాన్యముగా ఉండాలని అన్నారు.రవాణా సదుపాయాల సమర్థ నిర్వహణ, పోలీస్ యంత్రాంగం పర్యవేక్షణ, సభ నిర్వహణపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశం సందర్భంగా వాహనాల మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై విభాగాధిపతులతో చర్చించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యం, సమయపాలనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి చిన్న అంశంలోనూ సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదనంతరం సహచార మంత్రులు, స్థానిక ఎంపీ, ఉన్నతాధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, మీడియా సెంటర్, వీఐపీ రూట్స్, అగ్నిమాపక సదుపాయాలు వంటి ఏర్పాట్లను పరిశీలించి సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం మోదీ గారి పర్యటన రాష్ట్రానికి అభివృద్ధి దిశలో మరొక మైలురాయి అవుతుంది. కర్నూలు జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ పర్యటనను ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. సహచర మంత్రులు సత్యకుమార్ యాదవ్, టిజీ భరత్, నిమ్మల రామానాయుడు, రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నేతలతో ఏర్పాట్లను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

# ప్రధానమంత్రి పర్యటన రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై కర్నూల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర మంత్రులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన మన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొనబోతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రవాణా, పార్కింగ్, నీరు, వైద్య సదుపాయాలు, భద్రత, వేదిక ఏర్పాట్లు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ విజయవంతం కావడం మన అందరి బాధ్యత. ఏ ఒక్క విభాగం నిర్లక్ష్యం వహించకూడదు. ప్రతి శాఖ అధికారులూ, నాయకులూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలి. రోడ్లు, ట్రాఫిక్ మార్గాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉండేలా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రజలు సౌకర్యంగా సభ ప్రాంగణానికి చేరుకుని, తిరిగి సురక్షితంగా వెళ్లేలా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి పక్షాలన్నీ ఒకే దిశగా ఆలోచించి, సమన్వయ భావంతో పని చేయాలని ఆయన సూచించారు. మనందరం ఒక జట్టుగా కృషి చేస్తేనే సభ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని అవకాశాలను తెస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ శ్రద్ధను, సమయాన్ని, కృషిని ఈ సభ విజయవంతానికి అంకితం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో సభ ప్రాంగణం, వేదిక డిజైన్, ప్రజల రాకపోకల మార్గాలు, పార్కింగ్ జోన్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. అధికారులు తగిన సూచనలు అందించి, అవసరమైన మార్పులు, మెరుగుదలలపై చర్చించారు. ఈ సభలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషిస్తే, కర్నూలు సభను దేశం మొత్తానికి ఆదర్శంగా నిలబెట్టగలమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.





గోనుగూరు పంచాయితీ శ్రీ బాలసుబ్రమణ్యం స్వామి దేవాలయంకు CC రోడ్ కోసం JC సర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది మరియు మన ఊరిలో ఐరన్ కరెంట్ స్తంభాలు 6 ఉన్నాయి ధాన్ని మార్చాలని రెస్కో ఆఫీస్ లో ఒక అర్జీ ఇవ్వడం కోసం మన గోనుగూరు TDP నాయకులు పాల్గొనడం జరిగింది

# పెద్దహ్యాట ప్రాథమిక పాఠశాలకు మెగా డీఎస్సీ ద్వారా

## నూతన ఉపాధ్యాయులు రాక



2025 మెగా డీఎస్సీ ద్వారా పాఠశాలకు 03 నూతన ఉపాధ్యాయులు రావడంతో విద్యార్థిని విద్యార్థినీలు విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేశారుఈ సందర్భంగా మంగళవారం పాఠశాల విద్య కమిటీ చైర్మన్ బోయ రాము ఫీల్డ్ అసిస్టెంట్ పి.శ్రీరంగ కె.మల్లయ్య మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్ది విద్యార్థిని విద్యార్థినీయులను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చెయ్యాలని వారు అన్నారు. గతంలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు విద్య చాలా కష్టమయ్యేది అని వారు తెలియజేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మా పాఠశాలకు తగిన ఉపాధ్యాయులను నియమించింది కాబట్టి విద్యార్థుల భవిష్యత్తును పాఠశాలకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అని వారు అన్నారు.పెద్దహ్యాట ప్రాథమిక పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను నియమించినందుకు కూటమి ప్రభుత్వానికి విద్యార్థినీ విద్యార్థినిలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.కె.వీరేష్ హెచ్.వీరభద్ర వార్త విలేకర్ విరుపాక్షి హెచ్.సోమశేఖర్ గౌడ్ మల్లికార్జున పంపయ్య స్వామి తమన్న శ్రీకాంత్ అడివప్ప ఈరన్న అంగన్వాడి టీచర్ మేనకరాణి ఆయా లక్ష్మీ వంట ఏజెన్సీ లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కైకలూరు

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం లోకుమూడి లో దళిత నాయకులు " మత్తే సూర్యచంద్రరావు " గారు ది 13-10-2025 వ తారీఖున మరణించినారు.వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, కలిదిండి మార్కెట్ యార్డ్ కమిటి మాజీ చైర్మన్ దాసరి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లక్ష్యం

**- నెల్లూరు 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ**

**- 47వ డివిజన్‌లో "నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్" వైద్య శిబిరం ఏర్పాటు**

**- రూ. 3 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక వైద్య పరికరాలతో ఆన్ వీల్స్ మెడికల్ వాహనం**

**- వైద్య శిబిరం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు**

**- నిరుపేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్న స్థానికులు**

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పర్యవేక్షణలో నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ వైద్య శిబిరాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని నెల్లూరు 47 వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ కుక్కలగుంట మహాలక్ష్మి గుడి సెంటర్ వద్ద నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ పిఆర్ఓ నరసింహారెడ్డిని సంప్రదించి, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల వద్ద సలహాలు తీసుకున్నారు. వైద్యులు ఉచితంగా షుగర్, బీపీ, స్కానింగ్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి పలు సేవలను అందించారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.
ఈ సందర్భంగా 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సౌకర్యం కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మూడు కోట్ల రూపాయల విలువచేసే అత్యధిక వైద్య పరికరాలతో కూడిన ఆన్ వీల్స్ మెడికల్ వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నగరంలోని అన్ని డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా ఏర్పాటు చేయడమే మంత్రి నారాయణ లక్ష్యన్నారు. నారాయణ హాస్పిటల్



బృందానికి, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.
స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్ని డివిజన్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. 47వ డివిజన్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ప్రెసిడెంట్ E.చంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, K. రాజా, సెక్రటరీ దువ్వూరు నరేంద్ర, CH. గిరిధర్, అల్లంపాటి వెంకటరమణ, దండపాణి సురేష్,BLC పిల్ల ప్రసాద్, జహూర్ అహ్మద్, Kరాధాకృష్ణ, G. కల్యాణ్,ప్రసాద్, ముని కుమార్,జయశంకర్, R.V. గిరి, రవి సింగ్, చంద్ర,సలీం,మెడ శీను, డైరెక్టర్ బాబు, M.చంద్ర,చైతన్య సుమలత,సునీత,మహంకాళి సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు,మహిళా టీమ్ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు నారాయణ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో అవినీతి లేకుండా ఎన్నికలు జరగాలి

## కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

దేశంలో అవినీతి లేకుండా ఎన్నికలు జరగాలి కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా అన్నారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలతో ఆలూరు నియోజకవర్గం లోని హొళగుంద మండలం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అమానుల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలోఓట్ చోర్ గద్ది చోడ్ నినాదంతో ఏపీ సి సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గణేష్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి ఆదేశాలతో ఓట్ చోర్ గద్దిచోఢ్ నినాదంతోహొళగుంద లో సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని వారు తెలిపారుదీని ఉద్దేశం ప్రజాస్వామ్యంకలిగిన భారత దేశంలో అవినీతి లేకుండా ఎలక్షన్ జరగాలని కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ ఈనెల 15వ తారీఖున దేశం మొత్తం మీద సంతకాలు సేకరించినఐదు కోటి జనాభా సంతకాలను భారత ఎన్నికల కమిషన్ కి అవినీతి జరిగిన ఆధారాలతో సహా ఐదు కోటి సంతకాల సేకరణ జరిగిన వివరాలను కమిషనర్ కు ఇవ్వడం జరుగుతుందన్నారు దీని ఉద్దేశం భారతదేశంలో ఎన్నికలు జరిగినప్పుడు అవినీతి లేని అవినీతి లేకుండా



ఎన్నికలు జరిపించాలని రాహుల్ గాంధీ మరియు భారత దేశ ప్రజల ఉద్దేశం వోట్ చోర్ గద్దిచోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్లో పాదయాత్ర చేసి అవినీతి జరిగిన ఎన్నికలలోవాటి ఆధారాలను సేకరించిసుమారు 40 కేసులు కూడారాహుల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం పెట్టడం జరిగిందనికానీ అలాంటి దానికి భయం పడేదే లేదని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందన్నారుదేశ ప్రజల కోసం న్యాయం జరిగే వరకూ పోరాడతానని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది

# మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన

## టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

ఆలూరు లో టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమన్వయ కమిటీకి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థిక బలహీన వర్గాల, చేనేత మరియు జోళి శాఖమంత్రి సవిత రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ , రాష్ట్ర వాల్మీకికార్పొరేషన్ చైర్మన్ కపట్రాల బొజ్జమ్మ మర్యాద పూర్వకంగా కలిసినట్లు హొళగుంద టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్ మంగళవారం తెలిపారు. మంత్రి, కూటమి నాయకులను శాలువ వేసి పూలమాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు
అనంతరం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు
ఈ కార్యక్రమంలో వీరన్న గౌడ, ఈడిగ రాజేంద్ర గౌడ్,బిజె పోంపాపతి, దుబ్బ ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, పాల్గొన్నారు.

# చదివిన పాఠశాలకే ఉపాధ్యాయుడిగా..!

**-వ్యవసాయ కుటుంబం ఇంట మెరిసిన ఆణిముత్యం**

**-ఓటమి నుండి విజయం, అతడు గజ్జెహళ్లి గ్రామానికే ఆదర్శం..!**

హొళగుంద ఎల్లో సింగం

పేద కుటుంబానికి చెందిన అతడు, మెగా డీఎస్సీలోహిందీ స్కూల్ అసిస్టెంట్ విభాగం లో 121 ర్యాంక్ సాధించి,తాను చదువుకున్న పాఠశాలకే ఉపాధ్యాయుడిగా బోధించడం గర్వించదగ్గ విషయం.హొళగుంద మండలం పరిధిలోని గజ్జహళ్ళి గ్రామానికి చెందిన బజారి బోయ కరిలింగప్ప ప్రాథమిక విద్య,ఉన్నత విద్య ఇంగళదహాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పూర్తి చేశారు. 2003-04లో పదో తరగతి పూర్తి చేశారు. ఇటీవల మెగా డీఎస్సీలో భాగంగా కరిలింగ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. సోమవారం ఇంగళదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ గా విధుల్లో చేరారు.

ఈ సందర్భంగా కరిలింగ మాట్లాడుతూ... బజారి హనుమమ్మ,బజారి పెద్ద ముకన్న నా తల్లిదండ్రులు వారు వ్యవసాయం చేస్తూ నన్ను చదివించారు. మా తల్లిదండ్రులకు ఐదుగురు కుమారులు సంతానం అందులో నేను నాలుగో కుమారుడిని నా విద్యాభ్యాసం అంతా ఇంగళదాహల్ గ్రామంలో ఎంపీయూపీ స్కూల్,హై స్కూల్ లో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు హాస్టల్లో ఉండి చదువుకున్నాను. తదనంతరం తిరుపతిలో హిందీ బి ఈ డి కోర్స్ చదివి అవనిగడ్డ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నాను. డీఎస్సీ రెండుసార్లు రాసి విఫలమయ్యాను. మూడవ ప్రయత్నంగా 2025 మెగా డీఎస్సీలో హిందీ ఉపాధ్యాయుడిగా ఉత్తీర్ణత 121 ర్యాంక్ తో ఉద్యోగం సాధించాను. చిన్నతనం నుంచి లక్ష్యం ఏర్పరచుకొని దానికి అనుగుణంగా బాటలు వేసుకున్నాను. చదువుకున్న పాఠశాలలోనే ఉద్యోగం రావడం ఆనందంగా ఉందనీ, ఈ విజయం నా తల్లిదండ్రులకు, నా భార్య పిల్లలకు, నా అన్నదమ్ములకు, నా



మిత్రులకు అంకితం చేస్తున్నాను అని తెలియజేశారు. ఇంగళదహాల్ స్కూల్లో చదివి అక్కడే ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన బోయ బజారి కరిలింగప్పను గజ్జహళ్ళి గ్రామంలోనే ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలుస్తాడని,గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**- అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో జీఎస్టీ సదస్సు**

**- ధన్యవాదములు తెలిపి సత్కరించిన భవన నిర్మాణ కార్మికులు**

అవనిగడ్డ:ఎల్లో సింగ్ న్యూస్

జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకుని భవన నిర్మాణ వ్యయం తగ్గించాయన్నారు. సిమెంటుపై పది శాతం, వెదురు ఫ్లోరింగుపై ఏడు శాతం, మార్బుల్స్, గ్రానైట్, ఇసుక, ఇటుకలపై ఏడు శాతం జీఎస్టీ తగ్గించిందని వివరించారు. తద్వారా ఉదాహరణకు ద్వితీయ శ్రేణి నగరాల్లో 1000 చదరపు అడుగుల ప్లాటు నిర్మాణం వ్యయం రూ.30లక్షలు అయితే, జిఎస్టి తగ్గింపు కారణంగా నిర్మాణదారుకు రూ.1,37,000లు ఖర్చు తగ్గుతుందన్నారు. నిర్మాణ రంగ ఖర్చులు తగ్గించి నూతన నిర్మాణాలకు ప్రోత్సాహం కల్పించిన కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు తక్కువ ఖర్చుతో లాభం, భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి పెట్టుకునే అవకాశం లభిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక బంగారమై, కార్మికులకు వంద రోజులు కూడా పని దొరకలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవన నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. తద్వారా కార్మికులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి ద్వారా నిర్మాణ రంగానికి ఊతం లభించి, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలకు భవన నిర్మాణ వ్యయం తగ్గి మేలు కలుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు.

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీని గణనీయంగా తగ్గిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రంగాల వారికి మేలు చేస్తోందన్నారు. నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహించే ముఖ్యమంత్రి చంద్రబాబు భవన నిర్మాణ వ్యయం అదుపు చేసి ప్రజలు తమ ఆకాంక్షలు నెరవేర్చుకునే అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కార్మికులకు విస్తృత ఉపాధి కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలపై నామ ఫలకాలు తెలుగులో ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్, జీ.ఎస్.టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, జాయింట్ కమిషనర్ జీ.కల్పన, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి





శ్రీనివాసరావు, డిప్యూటీఅసిస్టెంట్ కమిషనర్ స్వరూపరాణి, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు (చంటి), తుమ్మల చౌదరి బాబు, డీసీ వైస్ చైర్మన్లు పరిశే చలపతిరావు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ ఎస్సీ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మండల అధ్యక్షులు లింగం బాబూరావు, ఎంపీటీసీ బొప్పన భాను, చల్లపల్లి సర్పంచ్, ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల ప్రసాద్, మంగళగిరి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ లుక్కా వెంకట పిచ్చియ్య, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, పుల్లగోరు రాజేంద్రకుమార్, లుక్కా శ్రీనివాసరావు, మండలి సుధీర్, మండలి శివప్రసాద్, మొగల్ మురాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాంత సమస్యలతో మోడీకి ఘన స్వాగతం..

**- రాయలసీమ డిక్లరేషన్ పేరుతో బిజెపిచేసిన మోసం నిరాయలసీమ ప్రజలు మేధావులు ప్రశ్నించాలి!**

**- రాయలసీమ వెనకబాటు తనం బిజెపి డీల్లీ పెద్దలకు తెలియదా? రాయలసీమ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లు పూర్తి చేయరా?**

**- బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ ఆచారి**



కర్నూలు ఎల్లో సింగం

రాయలసీమ డిక్లరేషన్ పేరుతో బిజెపి చేసిన మోసం ని ఈనెల 16న జరగబోయే జి ఎస్ టీ సభ లో మోడీ గారిని రాయలసీమ ప్రజలు మేధావులు యువత ప్రశ్నించాలని విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి భరత్ కుమార్ ఆచారి ఈరోజు పత్రిక ప్రకటన లో పిలుపు ఇచ్చారు, రాయలసీమ ప్రాంతం కు బిజెపి పార్టీ అనేక రకాలుగా మోసం చేస్తూ ఓట్ల కోసం వాడుకుంటుంది అని ఆవేదన వ్యక్తం చేసారు,1990 - 91 లో కూడా రాయలసీమ అభివృద్ధి కోసం బిజెపి పార్టీ పాదయాత్ర చేపట్టింది అని దాని వాల్ల రాయలసీమ ప్రాంతం కు ఒరిగింది ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేసారు,14 పాయింట్ల తో రాయలసీమ డిక్లరేషన్ పేరు తో నాలుగు జిల్లలో మీటింగ్ లు ఏర్పాటు చేసుకొని కూటమి పేరుతో ఓట్లు దండుకొని ప్రాంత అభివృద్ధి ని మరిచిపోయారని తెలిపారు, అసలు జి ఎస్ టీ ప్రవేశ పెట్టింది బీజేపీ పెంచింది బిజెపి తగ్గించింది బిజెపి దీనికి పండగ ఎందుకు అని ప్రశ్నించారు, రాయలసీమ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను వెంటనే పూర్తి చేసే విందంగా 16న జరగబోయే మీటింగ్ లో మోడీ గారు మాట ఇవ్వాలని తెలిపారు, రాయలసీమ అభివృద్ధి కోసం బిజెపి శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు విభజన అనంతరం రాయలసీమ ప్రాంతం ని కోసం టీడీపీ వైస్సార్సీపీ ఏ విధంగా వాడుకున్నాయో అంతకుమించి బీజేపీ వాడుకుంది అని ఆవేదన వ్యక్తం చేసారు, రాయలసీమ ప్రాంత సమస్యలతో బిజెపి పార్టీ భారత ప్రధాన మంత్రి గారికి ఈ ప్రాంత ప్రజలు మేధావులు యువత స్వాగతం పలకాలని పిలుపు ఇచ్చారు, %స్త్రర్% మీటింగ్ లో రాయలసీమ ప్రాతం కు వరాలు ఇస్తారా అని ప్రశ్నించారు, అమరావతి కు పిడికెడు మట్టి, చెంబు నీరు ఇచ్చినట్లు ఈ ప్రాంతమ్ ని కూడా అవమాన పరుస్తారా అని ఆవేదన వ్యక్తం చేసారు, 16 వ తేదీ నా జరగబోయే సమావేశం లో ప్రశ్నిస్తే నే మన హక్కులు మనకు వస్తాయి అని పిలుపు ఇచ్చారు



కర్నూలు,

గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై చర్చించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ గారు టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, పి,హనుమంతరావుచదరి,తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ జువైనల్ హెూమ్ సందర్శించిన చేసిన

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు..!!

సైదాబాద్ జువైనల్ హెూమ్లో ఒక బాలుడి పై లైంగిక దాడి జరిగిన విషయం లో జూవేనైల్ హెూమ్ సూపరిండెంట్ ఆఫ్జల్, మరియు గర్ల్స్ జూవేనైల్ హెూమ్ సూపరిండెంట్ మైథిలి గారిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకోవటం జరిగింది.. అలాగే భాధిత పిల్లలను కలిసి అడగగా నిందితుడు రెహమాన్ తరచూ తమపై లైంగిక దాడి చేసే వాడని తెలిపారు.. మళ్ళీ ఇలాంటి సంఘటన లు జరగకుండా జాగ్రత్తలు తీస్కుంటామని జ్యువేనైల్ హెూమ్ సిబ్బంది తెలిపారు..ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీస్ కష్టడి లో ఉన్నాడు..!!ఈ కార్యక్రమం లో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ అధ్యక్షులు శ్రీ గౌస్ షేక్, నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సోమ రామ్ మోహన్, లీగల్ అడ్వైజర్ స్రవంతి, ది నేషనల్ కంజ్యూమర్ రైట్స్ కమీషన్ వైస్ చైర్మన్ భార్గవి, చైల్డ్ అండ్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ప్రెసిడెంట్ స్రవంతి, ఉమెన్స్ అండ్ సేఫ్టీ వింగ్ ప్రెసిడెంట్ స్వరూప, పాల్గొనటం జరిగింది..!!



# పంచాయతీ కార్యదర్శులకు ఇది దసరా, దీపావళి కానుక

**-ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పటికీ అండ గా ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులపై హర్షం**

**-సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**

**-గత ఐదేళ్లలో పంచాయతీల అభివృద్ధికి ఏం చేసిందన్న దగ్గుపాటి**

అనంతపురం అర్బన్ఎల్లో సింగం

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూపులతో ఉద్యోగాలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం దసరా, దీపావళి కానుక ఇచ్చిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పంచాయతీల పునర్నిర్మాణం.. పునర్ వర్గీకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతపురంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దీపావళి కానుకగా పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిందన్నారు. పంచాయతీ ఉద్యోగులకు గత 48 ఏళ్ల నుంచి పదోన్నతులు లేని పరిస్థితి ఉండేదన్నారు. మిగతా శాఖల్లో పనిచేసే వారికి ముందుగానే పదోన్నతులు వస్తుంటాయన్నారు. పంచాయతీరాజ్శాఖలో అలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ సమస్యను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్శాఖ మంత్రి పవన్కల్యాణ్ దృష్టికి వచ్చిన నేపథ్యంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పంచాయతీలను జనాభా, ఆదాయం ఆధారంగా స్పెషల్ (రూర్బన్) గ్రేడ్, గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3లుగా విభజించి పాలన అందించనుందన్నారు. ఇక పంచాయతీ కార్యదర్శిలు పంచాయతీ అభివృద్ధి అధికారులుగా వ్యవహరించనున్నారు. 48 ఏళ్ల



తరువాత పంచాయతీరాజ్శాఖలో ప్రక్షాళన జరుగుతుండడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను, పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కనీసం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# సాగర్ వరద జలాలను సద్వినియోగం చేసుకోవాలి

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు విడుదలవుతున్న సాగర్ జలాలతో ఆయకట్టులోని చెరువులను నింపుకుని సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆయకట్టుదారులకు సూచించారు. ఈరోజు ఉదయం కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో అంపాపురం సబ్ మైనర్ కాలువ నుండి రంగన్నగూడెం గ్రామంలోని కురివిడిగుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సీతారావమ్మ, మల్లవల్లి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, ఆయకట్టుదారులతో కలిసి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వల్ల నాగార్జునసాగర్ డ్యామ్ నుండి ఎన్నో అవరోధాలను దాటి 290 కి.మీ. ప్రయాణించి ఈ ప్రాంతానికి సాగర్ జలాలు వచ్చాయని, ఇంతవరకు ఎన్.ఎస్.పి. ఆయకట్టు చివరి ప్రాంతమైన బాపులపాడు మండలంలో మల్లవల్లి, రంగన్నగూడెం వరకు మాత్రమే సాగర్ వరద జలాలు చేరాయని, ఇంకా ఆయకట్టులోని బండారుగూడెం, కోడూరుపాడు, వీరవల్లి, రేమల్లి, వేలేరులకు ఇవ్వవలసి ఉన్నదని, పైన ఉన్న ఆయకట్టుదారులు నీటిని వృధా కాకుండా ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ జలాలు రావటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, ఆయకట్టు ప్రముఖులు కొలుసు



శివయ్య, అక్కినేని కృష్ణాజి, కసుకుర్తి సుభాస్ చంద్రబోస్, బెజవాడ వెంకట కృష్ణారావు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.ప్రసన్నకుమార్, యార్లగడ్డ నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి

## మీద జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల జెండాలతో నిరసన

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ మరియు వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు 13-10-2025 తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్స్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయిన బోషణ రామకృష్ణుడు గవాయి గారిపై జరిగిన దాడిని నిరసిస్తూ, ఈ ఘటనపై సమగ్రమైన విచారన జరిపించాలి.భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా దళితుడు బోషణ రామకృష్ణుడు గవాయి గారిపై జరిగిన దాడిని నిరసిస్తున్నాము ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దీని వెనుక ఉన్న శక్తులు గుర్తించి శిక్షించాలి అని డిమాండ్ చేస్తున్నాము.సీజే గారి మీద దాడి చేసిన వ్యక్తిపై న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీంకోర్టు లో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడే సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి.ఇలాంటి సంఘటనలు




పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దళితులకు ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కల్పించాలి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేస్తే, సామాన్య పౌరుడికి రక్షణ ఎక్కడ ఉంటుంది.ఈ సంఘటనను బట్టి భారతీయ పౌరుడు కచ్చితంగా ఖండించాలి. 2025 మే 15న షెడ్యూల్ కులాల నుండి భారతదేశపు 52వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా బాధ్యతలు స్వీకరించిన బి.ఆర్ గవాయి, అంబేద్కర్ సిద్ధాంతాలపైన సామాజిక సమానత్వం,మానవ హక్కులపైన,న్యాయపరమైన విలువల పైన పూర్తి అవగాహన ఉన్న గొప్ప వ్యక్తి పై దాడి ప్రయత్నం అమానుష మైన చర్య. ఈ దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోని శిక్షించాలి. అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలు ,ఐఏఎస్, ఐపీఎస్ అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చివరకు ఈ దేశానికి రాష్ట్రపతి అయిన కులం అంటారనితనం,కుల వివక్షత అణిచివేతలు వెంబడించి హింసిస్తున్నాయి. మానసికంగా, శారీరకంగా రక్షణ లేదు. సాధారణ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారి పై దాడి నుంచి ఐపీఎస్ అధికారిపై ఆత్మహత్య ప్రేరేపితం వరకు కొనసాగుతున్నాయి. సామాజిక సమానత్వం లేని రాజకీయ ప్రజాస్వామ్య ఒక చిత్తు కాగితం లాంటిది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అంటరానితనం కులం వారి వ్యవస్థలు నిర్మూలన జరగాలని సామాజిక అసమర్ధులు ఆర్థిక అవసరతలు లేని,వివక్షతలు లేని అణచివేతలు లేని నవసమాజ రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని కోరుచున్నాము.పార్వతీపురం మన్యం జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బోస్ మన్మధరావు మరియు పార్వతీపురం మన్యం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గొడబ ప్రభాకరరావు మాదిగ (సీనియర్ జర్నలిస్ట్),ఎంఈఎఫ్ జయ ప్రకాష్ మాస్టారు మాదిగ, ఎం ఈ ఎఫ్ కాగాన సాల్మన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామీణ అధ్యక్షులు గొడబ గుంపు స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఎన్.ప్రసాద్ మాదిగ, మండల కన్వీనర్లు,కో కన్వీనర్లు ఎమ్మార్పీఎస్, ఎం.ఈ ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# గూగుల్ వైజాగ్ రావడం...

## మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి

- సూపర్ సిక్స్... సూపర్ హిట్
- హైదరాబాద్ సిటీ తరహాలో అమరావతి
- డీఎస్సీ 16 వేల ఉద్యోగాలకు శ్రీకారం
- సీఎం నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు
- రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్







తిరుపతి ప్రెస్‌క్లబ్ :
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ సంస్థ వైజాగ్ లో స్థాపించడం వెనుక మంత్రి నారా లోకేష్ బాబు నిరంతర కృషి ఉందని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్ మాట్లాడారు. గూగుల్ సంస్థ వైజాగ్ లో నెలకొల్పడం వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు యువగళాం పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు , యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడు కి, మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయినా విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం అంచెలంచెలుగా జరుగుతుందని, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహంకారానికి అమరావతి నిర్వీర్యమైందని బాధపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చంద్రబాబు, లోకేష్ చర్చించడం అభినందనీయమన్నారు. దేశంలో జీఎస్టీ తగ్గడం వలన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గాయని ఆ ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు చదువుతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్ బాబుకి దక్కిందన్నారు. కూటమి ఆదేశాల మేరకు శ్రీనివాస మంగాపురం నుండి శ్రీకాళహస్తి వరకు స్వర్ణ ముఖ్య నది పరివాహ ప్రాంతాన్ని సుందర ప్రాంతంగా తీర్చిదిద్దాలని అనుకోవడం రాష్ట్ర అభివృద్ధిలో భాగమన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు 15 నెలల పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, ఉచిత బస్సు, పెన్షన్లు పెంచడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అయిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి, వైజాగ్ రెండు ప్రాంతాలు రాకెట్ వేగంతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్ తో పాటు రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, శ్రీ గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, టిడిపి నేతలు రవిశంకర్ యాదవ్, శ్రీరాములు, రామారావు, చెంగయ్య పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, దేవాలయాల జోలికి వెళ్ళకండి

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జోక్యం తో రైల్వే స్టేషన్ సమీపంలో సద్దుమణిగిన ఆలయాల సమస్య





ప్లీజ్ హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, ఆలయాల జోలికి వెళ్ళకండి, ఎవరూ ఫిర్యాదు చేయకున్నా ఆలయాల పైకప్పు ఎలా తొలగిస్తారు, బాటసారులకు ఇబ్బంది లేకుండా ఉన్న సమూహా ఆలయాలు తొలగించాలని మీకు ఆలోచన ఎందుకు వచ్చింది, దేవుళ్ళకు నిత్యం సేవచేసే ప్రభుత్వ ఉద్యోగి టీచర్ నారాయణను రైల్వే స్టేషన్ లో ఒక రోజంతా ఎలా నిర్బందిస్తారు అంటూ రైల్వే అధికారులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా క్లాస్ పీకారు.
మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎం ఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు.
ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు. ఉన్నట్టుండి నంద్యాల రైల్వే డివిజనల్ ఓ అధికారీ ఇక్కడ ఈ ఆలయాల గోల ఎలా, వెంటనే వాటిని తీసివేయండి అంటూ నంద్యాల రైల్వే పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం, సోమవారం రాత్రి ఆలయాల పర్యవేక్షకుడు నారాయణను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని ఆలయాలపై ఉన్న రేకులు ఉటాహుటిన తొలగించారు. ఇది తెలుసుకున్న నూనెపల్లి, మూలసాగరం, రైల్వే స్టేషన్ ప్రాంతం లోని కాలనీల ప్రజలు, హిందూసంఘాల ప్రతినిధులు సుమారు మూడు వందల మంది ఆలయాల వద్దకు చేరుకొని ఎవరికీ ఇబ్బంది లేని మా ఆలయాలు ఎందుకు తొలగిస్తున్నారని రైల్వే పోలీసులు, అధికారులతో వాదనకు దిగారు. రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. పి.నవీన్ గౌడ్, చింతలపల్లి వాసు తదితరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్య తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, దేశ ప్రధాని నంద్యాల జిల్లాకు వస్తున్న సమయంలో ఇలాంటి సరైనవి కాదని, భక్తుల మనోభావాలు కాపాడాలని, తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని కోరడంతో రైల్వే అధికారులు వెనక్కు వెళ్లడంతో సమస్య సద్దుమణిగింది.
దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, చింతలపల్లి వాసు, శేష సాయి, రంగస్థల కళాకారుడు శివరామిరెడ్డి, కన్నయ్య, బసవరాజు, రాం ప్రసాద్, నాగదీప్, నాగభూషణం, చందు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు చెప్పారు.

# ప్రధానమంత్రి సభాస్థలిని పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోనీ రాగమయూరి వెంచర్ లో జరిగే బహిరంగ సభా స్థలం, వేదికను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.
శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం అనంతరం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సభా వేదిక, బయట వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, తదితర వాటిని ఎంపీ శబరి పరిశీలించి అక్కడే ఉన్న అధికారులతో ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు





# కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట - వాసంశెట్టి శుభాష్

అవనిగడ్డ: ఎల్లో సింగం న్యూస్

కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి శుభాష్ అన్నారు మంగళవారం అవనిగడ్డ ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అవనిగడ్డ నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశానికి తరలిరాగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ కార్యకర్తలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు పార్టీ పదవుల విషయంలో తమకు తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేయగా పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ మర్చిపోదని కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు అవనిగడ్డ నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించడంతో ఇక్కడ కార్యకర్తలకు ఇన్చార్జి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఈ విషయమై అధిష్టానం ఇప్పటికే కసరత్తు ప్రారంభించిందని తెలిపారు నామినేటెడ్ పదవులు వివిధ సమీకరణల మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకుందని అయితే నియోజకవర్గం లో పదవుల విషయంలో మిగిలిన మండలాలకు తగిన ప్రాధాన్యత రాని విషయాన్ని తాము ఇప్పటికే పార్టీ దృష్టికి తీసుకెళ్లామని రాబోయే నియామకాల్లో నియోజవర్గంలోని ఆరు మండలాల్లో సమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు ఇటీవల తన మంత్రిత్వ శాఖ పనుల ఒత్తిడి కారణంగా అవనిగడ్డ నియోజకవర్గనికి ఎక్కువగా రాలేకపోయానని ఇకపై కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజవర్గంలో పార్టీ అత్యంత పటిష్టంగా ఉందని ఇక్కడ పార్టీ ఎమ్మెల్యే లేకపోవడం ఇన్చార్జి లేకపోవడం తో కార్యకర్తలు కొంత అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని త్వరలో పార్టీ అధినాయకత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని అన్నారు మంత్రి సుభాష్, పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తాను నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారుఅవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు అధికారులు నేటికీ వైసీపీ జమానాలో వ్యవహరించినట్లుగానే వ్యవహరిస్తున్నారని



ఇకపై ఇలాంటివి సహించేది లేదని హెచ్చరించారు నియోజకవర్గం లో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు ఇన్చార్జి మంత్రి సుభాష్ దృష్టికి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు దృష్టికి తీసుకువచ్చారు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న పార్టీ అధ్యక్షులు ముఖ్య నేతల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే నామినేటెడ్ పదవుల విషయంలో తాను ఇన్చార్జి మంత్రి ద్వారా నివేదికలు పంపించామని పార్టీ పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టిడిపి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య ప్రధానమంత్రి దృష్టికీ తీసుకెళ్లుతా

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

బేడ బుడగ జంగం కమ్యూనిటీకి మళ్లీ (SC) హెూదా కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి రెండు సార్లు తీసుకెళ్ళానని, మన నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి కూడా బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ సమస్య తీసుకెళ్లుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం శ్రీనివాసనగర్ లోని బుడగ జంగం కాలనిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి ప్రధాన మంత్రి సభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతిగా, భిక్షాటనచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, ఎంతో మంది ఉన్నత చదువులు కూడా చదివారనీ, ఎస్ సి రిజర్వేషన్ ఉండి ఉంటే ప్రభుత్వం ఉద్యోగం సాధించేవారని, చదువుల్లో 98 శాతం మార్కులు



వచ్చిన బేడబుడగ జంగం విద్యార్థులు రిజర్వేషన్ లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఎస్ సి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేస్తుందన్న నమ్మకం నాకు ఉందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక పురోగతిశీలమైన చర్యగా జె.సి. శర్మ (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్) నేతృత్వంలో ఒక ఏకగుణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి బేడా బుడగ జంగం సామాజిక, ఆర్థిక, విద్యా నేపథ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఈ సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని సిఫార్సు చేసిందనీ ఆమె అన్నారు.ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బేడా బుడగ జంగం కులాన్ని %ాజ% జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేసిందని, ఈ ఫైల్ లిరిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (RGI), న్యూ ఢిల్లీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని, RGI కార్యాలయంతో దౌత్యంగా చర్చించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఎలాంటి అనవసర ఆలస్యం లేకుండా, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లయితే, బెద బుడగ జంగం సామాజిక వర్గానికి నిజమైన న్యాయం జరుగుతుందనీ, ఇతర జాతులకు లభిస్తున్న రక్షణలు, హక్కులు, ప్రయోజనాలు బేడ బుడగ జంగం కులానికి కూడా అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం

## డిప్యూటీ. హెచ్. ఈ.ఓ. మహమ్మద్ రఫీ



కలికిరి

ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం (భేటీ బచ్చావో -భేటీ పడావో )అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. అంతర్జాతీయ బాలికా వారోత్సవాల (అక్టోబర్ 11నుండి 18వరకు )సందర్భంగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాల లో డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు విద్యార్థులకు హెచ్. ఎమ్. జయమ్మ అధ్యక్షతన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుచు ప్రస్తుతం బాలుర, బాలికల పిల్లల (0-6సంవత్సరాల లోపు) లింగ నిష్పత్తి మన జిల్లా లో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారని అన్నారు. లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుంది అన్నారు. ఇందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి టి )అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసు కూవడం చట్ట రీత్య నేరం అని ఈ చట్టాన్ని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భం లో ఉన్న శిసువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసు కూవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. ఆడపిల్ల పుట్టడానికి కారణం మగ వారేననే విషయం అందరికి తెలియాలని సూచించారు.యుక్త వయసు లోని అమ్మాయిలు రక్తహినతకు గురికాకుండ ఉండేందుకు రోజు మధ్యాహ్నం భోజనం తో పాటు బెల్లం చెక్కీ, కోడి గుడ్డు ఇస్తూ రాగి జావ కూడా ఇస్తున్నారని మరియు ప్రతీ గురువారం భోజనం అనంతరం ఐరెన్ ఫోలిక్ ఆసిడ్ మాత్ర కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. చేతుల శుభ్రత, రతుస్రావ పరిశుభ్రత తప్పనిసరిగా పాటి %శీ%చాలని అన్నారు.సంవత్సరములో రెండు సార్లు ఆగష్టు, ఫిబ్రవరి మాసాలలో నులిపురుగుల నిర్మూలన చేయడం జరుగుతున్నదని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు టోల్ ఫ్రీ నంబర్స్ 108,104,1098,181,112,100 మరియు తెలీమానస్ 14416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక ఆరోగ్యం గురించి సలహాలు పొందవచ్చు అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006ప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయరాదనీ ఈ చట్టాన్ని అతిక్రమించి పెళ్లిళ్లు చేస్తే చట్టం ప్రకారం శిక్షర్హులు అన్నారు. టేనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల వచ్చు అనర్థముల గురించి,ఫోక్స చట్టం గురించి కూడా తెలిపారు.. అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం,అంతర్జాతీయ బాలికా నినాదాలు విద్యార్థులు చే చేయించి ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్. ఎమ్ జయమ్మ,, పీ. ఈ. టి. చిన్నప్పఎమ్. పీ. హెచ్. ఎస్. సుధాకర్, ఎమ్. ఎల్ హెచ్. పీ గీత, ఏ. ఎన్. ఎమ్ లు రెడ్డీబి, అమ్మాజీ, ఆశాకార్యకర్త లలిత,ఉపాధ్యాయ బృందం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి చీఫ్ ట్రిక్స్ పై ధ్వజమెత్తిన దేవీపట్నం మండల ఉమ్మడి కూటమి నాయకులు

**-తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై నారావారి కల్తీ మద్యం పేరుతో అసత్య ఆరోపణలు ప్రకటిస్తే వైసిపి ని భూస్థాపితం చేయడం ఖాయం: గోళ్ళ చంటిబాబు**

**-అక్రమాలు అన్యాయాలు కుట్రలు కుతంత్రాలు కు పెట్టింది మారుపేరు వైసిపి: చారపు రాయుడు**

**-రాష్ట్రంలో వైసిపి నాయకులను వారి మాటలున్న ప్రజలు అసహ్యించుకుంటున్నారు :**







దేవీపట్నం అక్టోబర్ 14( ఎల్లో సింగం ప్రతినిధి) :గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై అసత్య ప్రకటనలు చేస్తూ నారావారి కల్తీ మద్యం అంటూ సోషల్ మీడియాలో అసత్యపు అవాస్తవు ప్రకటనలు చేస్తూ న్న వైసిపి పార్టీపై రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ వారి ఆదేశంలో మేరకు ఇందుకూరుపేట టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ దేవీపట్నం మండలం టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చారపు రాయుడు ఇతర సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇందుకూరుపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది

టిడిపి మండల అధ్యక్షులు గొళ్ళ చంటిబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో పేద ప్రజలకు నకిలీ బ్రాండ్లు కల్తీ మద్యం పేరుతో ప్రజలకు సప్లై చేసి వారి మరణాలకు కారణమై మీరు అన్యాయంగా వేలకోట్లు సంపాదించి ప్రజల ఆరోగ్యాన్ని చీనించేలా చేసిన మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని మీ పార్టీ ఉనికిని చాటుకోవడానికి నారావారి కల్తీ మద్యం అని కొత్త డ్రామాలు ఆడుతున్నారని మీ పార్టీ ఇదేవిధంగా సాగుతే కొన్నాళ్లకు భూస్థాపితం అవడం ఖాయం అని తెలిపారు జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు మాట్లాడుతూ వైసీపీ చీఫ్ ట్రిక్స్‌లి2019 నుంచి 2024వరకు కల్తీ మద్యం ఎవరు అమ్మారు..

డిజిటల్ పేమెంట్స్ అనుమతి లేకుండా ఎన్నివేల కోట్లు నొక్కేసారో ప్రజలు చూసారు.

మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సి అనంతబాబు కూటమి ప్రభుత్వం పై ఏజన్సీ లో కావాలనే బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు.

ప్రజలు బుద్ధి చెప్పిన ప్రయోజనం లేకుండా పోయింది. రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది ఈ ప్రెస్ మీట్ కి ప్రధాన ఉద్దేశంవైసిపి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు పార్టీ ఆదేశాల మేరకు నారావారి కల్తీ మద్యం పేరుతో ర్యాలీ చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం బలంగా చేస్తున్నారు. దాన్ని ద్వేషించి ఈ ఫోటో వైసిపి ప్రభుత్వం ఎంచుకున్న దారి చాలా హాస్యాస్పదంగా ఉందని కల్తి మద్యం ఎవరు తయారు చేశారు. ఎవరు ఆదేశాల మేరకు తయారు చేశారు అనేదానిపై ఎవరైతే పట్టుబడ్డారో జోగి రమేష్ అప్పులు జనార్దన్ రావు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలియజేయడం జరిగింది అన్నీ సోషల్ మీడియాలోను అలాగే న్యూస్ పేపర్ లోనూ యూట్యూబ్ లోను కూడా విపరీతంగా జనార్దన్ రావు ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలియజేయడం జరిగింది. కానీ చంద్రబాబు నాయుడు మీద ఎలా బురదజల్లాలి అనేదానిపై చేసిన కుట్రలు బయటపడ్డాయి కానీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంతబాబు బురద చల్లడం అనేది సరికాదు 19 నుంచి 25 వరకు మద్యం దుకాణాల్లో మీ ప్రభుత్వం సామాన్యుల రక్తం ఎలా పిండుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు మీకు చిన్న కిరాణా షాప్ లో కూడా పది రూపాయల కొంటే ఫోన్పే అవైలబుల్ కింద ఉండేది కానీ రోజు లక్షల్లో టార్న్ అవర్ ఉన్న మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లను ఎందుకు అనుమతించలేదు అనేదానిపై ఒక్కసారి మీకు మీరు ప్రశ్నించుకోవాలి దాన్ని మానుకొని ఇలా బురద చల్లాలని చూస్తే ఇప్పటికే 11 సీట్లు పడిపోయిన మీ వైసీపీ పార్టీ రానున్న రోజుల్లో ఒకటి కూడా రాకుండా పోతుంది తస్మాత్ జాగ్రత్త ప్రజలన్నీ చూస్తున్నారు ప్రశ్నిస్తున్నారు మనం మాట్లాడే మాట ఒకటికి పది సార్లు ఆలోచించి మాట్లాడితే మర్యాద బాగుంటుందని లేకుంటే మీ పార్టీ రాష్ట్రంలోనే కనుమరుగైపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం మండల టిడిపి అధ్యక్షులు గోళ్ల చంటి బాబు గారు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు గారు, ఏఎంసీ డైరెక్టర్ జొన్నల రాంబాబు గారు ,సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, ఎక్స్ ఎంపీటీసీ షోరూం లక్ష్మి మాజీ జెడ్పిటిసి అభ్యర్థిని సూరం లేఖినా గంగాదేవి, కారం పోచమ్మ, సర్పవరం మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు ఇందుకూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధ శ్రీనివాస్ పూడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కలుము శ్రీనివాస్, చవళం రామకృష్ణ దొర టిడిపి సీనియర్ నాయకులు ఈత శివాజీ కొత్తపల్లి సత్యనారాయణ గుర్రం శివ కె శ్రీనివాస్, మాదే బాపన్న దొర కుంజం తాతాజీ తాతాజీ,, బి రామకృష్ణ మడకం చిరంజీవి జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు,సీనియర్ నాయకులు పి న్ మూర్తి,తాటి రాజేష్,కోండ్ల సురేష్ రెడ్డి, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గా ప్రసాద్,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ బైక్ ర్యాలీ నిర్వహించిన ఎంపీడీఓ టి రాజారావు

వంగర ఎల్లో సింగం

జీఎస్టీ పై పన్ను తగ్గించడం సామాన్యులకు ఎంతో మేలు. వంగర మండల కేంద్రంలో సూపర్ జీఎస్టీ బైక్ ర్యాలీ నిర్వహించిన ఎంపీడీఓ టి .రాజారావు. కేంద్ర ప్రభుత్వం వస్తువులపై జీఎస్టీ పన్ను తగ్గించడం సామాన్యులకు ఎంతగానో మేలు జరుగుతుందని వంగర ఎంపీడీవో తులా రాజారావు అన్నారు. వంగర మండల కేంద్రంలో ఆయన జీఎస్టీ పై అవగాహన పెంచడానికి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 532 వస్తువులపై జిఎస్టి పన్ను తగ్గించిందని దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. వివరించారు . ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ పన్ను పట్ల మండల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఎంపీడీ ఓ రాజారావు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తట్టి కోట. కన్నబాబు వంగర గ్రామ పంచాయతీ సుంకరి.నారాయణ రావు , సచివాలయ సిబ్బంది, మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వారి ఛాంబర్‌ను పరిశీలించిన తంగిరాల

వెలగపూడి, అక్టోబర్ 14: ఎల్లో సింగం రిపోర్టర్



ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ విప్‌గానియమితులైన నందిగామనియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాలసౌమ్య వెలగపూడి సచివాలయాన్ని సందర్శించి. వారికీ కేటాయించిన ప్రభుత్వ విప్ ఛాంబర్‌ను పరిశీలించడం జరిగింది

## శృంగవరపుకోట, నియోజకవర్గం గూగుల్ రాకతో ఉత్తరాంధ్ర జోష్




గూగుల్ డేటా సెంటర్ ని విశాఖక తీసుకువచ్చి భారతదేశ ఏఐ విప్లవాన్ని సృష్టించిన మంత్రి శ్రీ నారా లోకేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన రాయవరపు. చంద్రశేఖర్ రావు కూటమి ప్రభుత్వం నాయు కులురాష్ట్ర కార్యదర్శి రాయవరపు. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ...విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేయనున్న $15 బిలియన్ల (దాదాపు ?1,33,000 కోట్లు) డేటా సెంటర్ ప్రాజెక్ట్ భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI)గా నిలిచిందని. ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా 1.88 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని ఇది ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ఆర్థిక ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా 1.88 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని ఇది ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఒక సూపర్ పవర్ వంటిదన్నారుముఖ్యమంత్రి చంద్రబాబు దార్శినికత,మంత్రి నారా లోకేష్ గారి దూరదృష్టితో గత 13 నెలల అవిశ్రాంత కృషి మరియు సాహసోపేత నాయకత్వమే విశాఖను భారతదేశ క్లౌడ్ హబ్‌గా మారుస్తోంది. ఇది మీ అంకితభావానికి, శ్రమకు దక్కిన ఫలితమని కొనియాడారుఈ గూగుల్ ఇన్వెస్ట్మెంట్ కోసం సీఎం చంద్రబాబు ,మంత్రి నారా లోకేష్ ప్రయాణం సెప్టెంబర్ 2024లో ప్రారంభమైందని.ఆ సమయంలో వారు శాన్ ఫ్రాన్సిస్కోలోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారని, సీఈఓ థామస్ కురియన్ మరియు బృందానికి ఏపీలో పెట్టుబడుల అవకాశాలు వాటి లాభాల గురించి బలంగా ప్రెజెంటేషన్ ఇచ్చారన్నారు. అంతేకాక, వారికి వ్యక్తిగతంగా విశాఖ సైట్‌ను చూపించి, ఆంధ్రప్రదేశ్ క్లౌడ్ విజన్‌ను బలంగాగా ప్రదర్శించారన్నారు. గత 13 నెలల్లో, 10కి పైగా ఢిల్లీ ట్రిప్పులు, డేటా పాలసీ మార్పులు, ట్యాక్స్ స్పష్టత, కొత్త ఇన్సెంటివ్‌లు, డెడికేటెడ్ పవర్ గ్రిడ్‌లు.. ప్రతి కఠిన నిర్ణయం విశాఖను భారత డిజిటల్ గేట్‌వేగా మార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఇటువంటి గొప్ప చరిత్ర సృష్టించినందుకు, ఈ విజయాన్ని సాకారం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శృంగవరపుకోట పట్టణ కేంద్రం లో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున ముందస్తు గా దీపావళి సంబరాలు %ద%అభినందనలు తెలిపిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు

## గిరిజన రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్రాలు పంపిణీ



సీతంపేట అక్టోబర్ 14(ఎల్లోసింగం)

సాగులో పెట్టుబడి ఖర్చులను తగ్గించిరైతుల ఆదాయం పెరిగేందుకు లయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీతంపేట మండలం గడిగుజ్జి గ్రామంలో మంగళవారం గిరిజన రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా లయ స్వచ్ఛంద సంస్థ వివో మండంగి తిరుపతిరావు మాట్లాడుతూ గిరిజన రైతులుబహిరంగ మార్కెట్ లో అధిక ధరలు పెట్టి వ్యవసాయ యంత్రాలు కొనలేక పోతుండటంతో లయ స్వచ్ఛందసంస్థద్వారాగిరిజనరైతులకుసబ్సిడీయంత్రాల అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ గైడ్లెన్స్ మేరకు భూమి ఉన్నరైతులు అర్హులు ఈ వ్యవసాయ యంత్రాలుసబ్సిడీనిగిరిజనరైతులువినియోగించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో గడిగుజ్జి గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in